# తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు అయిన సందర్భంగా మంత్రి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మినిస్టర్ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేసాము,ఉద్యమాన్ని గుర్తించిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఆదేశాలను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలిపారు.ఎస్సీ వర్గీకరణకు ముఖ్యంగా మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో తీర్మానించడం జరిగింది.ఎస్సీ వర్గీకరణకు కావలసిన నివేదికను ఇచ్చిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లేశం సార్ కి,మాదిగ ఎమ్మెల్యేలకు,ఉద్యమ సంఘాలకు, విద్యార్థి సంఘాలకు, కుల సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాజేందర్, సతీష్, శ్రీనివాస్, రవి, కుమార్, సంతోష్, ప్రశాంత్, అరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మార్చి 8న ఘనంగా మహిళా దినోత్సవం.

**సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎన్సిసి తెలంగాణ ప్రసిడెంట్ బిషప్ సంజయ్ ఆనంద్, జనరల్ సెక్రటరీ బక్క ఏలియా, మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్.**

**తెలంగాణ వీణ/తార్నాక:**

మహిళా దినోత్సవం మార్చి 8ని పురస్కరించుకుని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఎన్సిసి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులు ప్రసన్న బోల్డ్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం బెరేకా ఫ్యామిలీ వర్షిప్ సెంటర్లో లో ఎన్సిసి తెలంగాణ రాష్ట్ర ప్రసిడెంట్ బిషప్ సంజయ్ ఆనంద్. జనరల్ సెక్రటరీ బక్క ఏలియా, మహిళా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 8న నిర్వహించతలపెట్టిన మహిళా దినోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం కోసం అందరూ పాటుపడాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్సిసి తెలంగాణ మహిళా ఉపాధ్యాక్షురాలు నిర్మల, లావణ్య, సంయుక్త కార్యదర్శి రెబెకా, ప్రేయర్ వింగ్ ప్రసిడెంట్ రోజా, వైస్ ప్రసిడెంట్ మేరీ తదితరులున్నారు.






# మేడ్చల్ మల్కాజిగిరి ఆర్ టి ఏ సభ్యుడిగా బీమిడి జైపాల్ రెడ్డి నియామకం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 12 :**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ గా భీమిడి జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో భీమిడి జైపాల్ రెడ్డి నివాసానికి విచ్చేసి బుధవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపైనమ్మకంతో పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, టిపిసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు.



# నార్సింగ్ డిఐ శ్రీనివాస్‌పై చర్యలు

## ఐజి కార్యాలయానికి అటాచ్డ్

**హైదరాబాద్,ఫిబ్రవరి12(తెలంగాణ వీణ):**

నార్సింగ్ డిఐ (డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్) శ్రీనివాస్‌ను సైబరాబాద్ సీపీ ఐజి కార్యాలయానికి అటాచ్ చేశారు. లావణ్యతో తరచూ వాట్సాప్‌లో వీడియో కాల్స్ మాట్లాడుతూ శ్రీనివాస్ పరిచయం పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరి ఆడియో కాల్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపారు. విచారణలో డిఐ శ్రీనివాస్ లావణ్యతో మాట్లాడింది నిజమే అని తేలడంతో అతనిని ఐజి ఆఫీసుకు అటాచ్ చేశారు.. లావణ్య నటుడు రాజ్ తరుణ్‌పై ఫిర్యాదు చేసినప్పటి నుంచి శ్రీనివాస్‌తో ఆమె పరిచయం పెరిగింది. తరచూ ఇద్దరూ ఫోన్లో వీడియో కాల్స్.. ఆడియో కాల్స్ మాట్లాడుతున్నారు. అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో సైబరాబాద్ సీపీ శ్రీనివాస్‌పై ఈ మేరకు చర్యలు తీసుకున్నారు.

# గురుకుల విద్యార్థినికి బంగారు పథకం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 12 :**

విద్యార్థినులు అన్ని రంగాల్లో రానించి కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని పీడీ హైమవతి అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్ పేట్) సీనియర్ స్టేట్ బాక్సింగ్ చాంపియన్ షిప్ లో బంగారు పతకం మరియు బెస్ట్ బాక్సర్ అవార్డును కైవసం చేసుకున్నందుకు కాను బుధవారం ఎస్. వర్షిత ను కళాశాలలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మిగితా విద్యార్థులు కూడా ఆటల్లో రాణించాలని తెలియ చేసారు. తమ తోటి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు .కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. స్రవంతి , ఫీసికల్ డైరెక్టర్ హైమవతి ,హౌస్ మాస్టర్ అనుపమ, కల్చరల్ కోఆర్డినేటర్ జి ధనవేణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





మేడ్చల్ మల్కాజిగిరి ఆర్ టి ఏ సభ్యుడిగా బీమిడి జైపాల్ రెడ్డి నియామకం

తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 12 :

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ గా భీమిడి జైపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ లో భీమిడి జైపాల్ రెడ్డి నివాసానికి విచ్చేసి బుధవారం నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపైనమ్మకంతో పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, టిపిసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రావు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు.



# హబ్సిగూడ సర్కిల్లో 1104 యూనియన్ వజ్రోత్సవ వేడుకలు...

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

1104 యూనియన్ ఏర్పడి 75 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఈరోజు హప్సిగూడ సర్కిల్ పరిధిలో వజ్రోత్సవ వేడుకలో ఘనంగా నిర్వహించుకున్నారు . హబ్సిగూడ సర్కిల్ ఆఫీసు నందు ప్రాంతీయ కార్యదర్శి, నిరంజన్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. యూనియన్ 12.02.1950 లో %ఖ్రూా% లో ఒక అధికారి దూర్భాషాలాడడంతో దానికి వ్యతిరేకంగా ఏడుగురు కార్మికులు హక్కుల కోసం ఆవిర్భవించిందన్నారు . 1104 యూనియన్ నాటినుండి నేటి వరకు నిరంతరం కార్మికుల అభివృద్ధి ఎన్ని అవరోధాలు అడ్డంకులు వచ్చినా తట్టుకొని నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహత్తర మైన యూనియన్ లో మనమందరం ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఈ యూనియన్ ఎలాంటి రాజకీయా పార్టీలకు అతీతంగా ఏర్పాటైన యూనియన్ గ అభివర్ణించారు .ఈ క్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు అదనపు కార్యదర్శి, %ణ%. సతీష్ రెడ్డి,, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిషోర్ రాజు, కేశవరావు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, హప్సిగూడ డివిజన్ వేణుగోపాల్ రెడ్డి, బాలచందర్, జిన్నా సాహెబ్, కీసర డివిజన్, ఏ సాగర్, జి నరసింహ, మల్లారెడ్డి, బాల నరసింహ, రాజయ్య, ప్రాంతీయ అధ్యక్షులు శ్రీనివాస్ నాయిక్ భూక్యా, కార్మికులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన ఓయూ, టీజీ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు..

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఎమ్మెల్సీ ఆచార్య .యం.కోదండరామ్ సార్ ని తార్నాక లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఓయూ తో పాటు తెలంగాణా రాష్ట్రంలో ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడడం జరిగినది. ఈకార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జెఏసీ చైర్మెన్ సూర్యచందర్, అధ్యక్షుడు కట్టా వెంకటేష్, ప్రధానకార్యదర్శి యస్.అరుణ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ కట్కూరి శ్రీకాంత్, సెక్రెటరీ సూర్యం బాలరాజు మొదలగువారు పాల్గొన్నారు.



